క్లుప్తంగా

పథకాలు కొనసాగాలంటే జగనన్న రావాలి

సూర్యప్రకాష్ భార్య దివ్య ఎన్నికల ప్రచారం



శీలలో ప్రచారం చేస్తున్న దివ్య

కాజులూరు: రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ భార్య దివ్య అన్నారు. సోమవారం మండలంలోని శీలలో దివ్య ఇంటింటా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అధిక సంఖ్యలో స్థానికులు మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ భార్య దివ్యకు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గొల్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, పార్టీ నాయకులు పెంకే బీమన్న, పోలినాటి సూర్యచంద్రం, పెంకే వెంకటరమణ, దంగేటి వెంకన్న, టేకుమూడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



కపిలేశ్వరపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కపిలేశ్వరపురం: మండలంలోని 19 గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి తోట త్రిమూర్తులు, ఎంపీ అభ్యర్థి రాపాక వర ప్రసాద్‌లను గెలిపించాలంటూ గ్రామాల నాయకులు ఇంటింటి పర్యటన చేశారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు తోట బాబులు, తాతపూడిలో ఎంపీటీసీ జుత్తుగ వెంకటలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు గూటం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి శ్రీనివాస్, టేకిలో సర్పంచ్ కుక్కల నాగమణి, ఎంపీటీసీ ఉమ్మిడిశెట్టి వీరవేణి, నాయకులు మేడిశెట్టి దుర్గారావు, తోట శ్రీను, కపిలేశ్వరపురంలో ఎంపీటీసీ సభ్యులు శీలం భాస్కరరావు, గొల్లపల్లి సోనియా, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా మురళి, నాయకులు జక్కన రాజేష్‌లు ప్రచారాన్ని నిర్వహించారు.

అమ్మవార్లకు వెండి మకర తోరణం అలంకరణ



వెండి మకర తోరణం అలంకరణలో గోగులమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లు

రామచంద్రపురం రూరల్: వెలంపాలెం గ్రామ దేవత గోగులమ్మ అమ్మవారి ఆలయంలో గోగులమ్మ అమ్మవారికి, మహాలక్ష్మి అమ్మవారికి భక్తుల విరాళాలతో తయారు చేయించిన వెండి మకర తోరణాలను సోమవారం అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో మేడవరపు శ్రీనివాసు నేతృత్వంలో భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాణిక్యాంబా మహిళా సమాజం ఆధ్వర్యంలో లలితా పారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలగాని ఏడుకొండలు, రెడ్డి గోపాలరావు, నామా సత్తియ్య, కోలా ఏడుకొండలు, బండారు గోవిందు, పెట్టా శ్రీను, పెద్దిరెడ్డి వీరబాబు, ఆళ్ల పెద్దకాపు, భక్తులు పాల్గొన్నారు.

రేపు శ్రీవారి నక్షత్ర కల్యాణం

రాయవరం: స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి నక్షత్ర కల్యాణం మే ఒకటో తేదీ బుధవారం నిర్వహించనున్నారు. స్థానిక వేంకటేశ్వర భక్త జన సంఘం ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటలకు కల్యాణం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. శ్రీక్రోధినామ సంవత్సరంలో జరిగే నాలుగు నక్షత్ర కల్యాణాల్లో ఒకటి నిర్వహించనున్నట్టు భక్త జన సంఘం సభ్యులు తెలిపారు.

చెక్‌పోస్టు తనిఖీ



సిబ్బంది సూచనలిస్తున్న చంద్రకాంత్

కె.గంగవరం: బాలాంత్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును జిల్లా పోలీస్ ఎలక్షన్ పరిశీలకులు ఎంపీ చంద్రకాంత్ సోమవారం తనిఖీ చేశారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వద్ద నుంచి సమాచారాన్ని సేకరించారు. ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని తమకు అప్పగించి విధిని నిర్లక్ష్యం వహించకుండా చేయాలని కోరారు. మోడల్ ఎలక్షన్ కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. తనిఖీ అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సంక్షేమానికి ఓటు.. సామాన్యుల ప్రగతికి బాట

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



వడ్లమూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



రాజీవ్ గృహకల్ప కాలనీలో ప్రచారం చేస్తున్న పృథ్వీరాజ్, చోడే శ్రీకృష్ణ, నాయకులు



మూడో వార్డు ప్రచారం చేస్తున్న తోట కుమార్తె, కోడలు

కపిలేశ్వరపురం: పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమానికి పథకాలు అమలు చేసి చూపించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మరోసారి ఓటు వేయడం ద్వారా సామాన్య ప్రజల ప్రగతికి బాట పడుతుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని వడ్లమూరు, అచ్యుతాపురం, కాలేరు గ్రామాల్లో సోమవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చుండ్రు చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యులు పలివెల మధు, టేకి సత్యమంజులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ లబ్ధిని అందించిన విషయాన్ని ప్రతి ఓటరు గుర్తించాలన్నారు. సీఎం జగన్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో జీవించారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చుండ్రు అమ్మన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శీలం గోవిందు, ఆయా గ్రామాల గ్రామ కమిటీల అధ్యక్షులు కొల్లాటి సురేష్, ఏలేటి గంగరాజు, నాయకులురెడ్డి రుద్రమూర్తి, గుణ్ణం కృష్ణారావు, మాచర మాలయ్య, పుచ్చకాయల రామారావు, పలివెల పద్మమణి, అనుసూరి బుజ్జి, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే 'తోట' ధ్యేయం

మండపేట: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తోట త్రిమూర్తులు కృషి చేస్తున్నారని ఆయనను శాసన సభ్యుడిగా ఎన్నుకుని మరిన్ని మెరుగైన సేవలు పొందాలని వెఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీ రాజ్ అన్నారు. సోమవారం 30వ వార్డు రాజీవ్‌గృహకల్ప కాలనీలో కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, పార్టీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజుల ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి తన తండ్రి తోట త్రిమూర్తులును గెలిపించాలని ఆయన కోరారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన యవనాయకుడు చోడే శ్రీకృష్ణతో కలిసి మీడియాతో మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో మాదాబత్తుల శ్రీను, యడ్లబోయిన మనోహర్, విశ్వనాథ్ రాంబాబు, దాసరి నూకరాజు, మందపల్లి సాయి, పాలచర్ల బాపిరాజు, కొల్లి రవి, కొల్లి సత్యనారాయణ, కొమ్ము సూరిబాబు, బిళ్లకుర్తి పరమేశ్వరరావు, లేగా వెంకన్న, కొండ, సుంకర శ్రీను, కోనే శ్రీను, దుగ్గిరాల రాంబాబు, పిఠాపురం సత్యనారాయణ, దాసరి సత్యానారాయణ, గనిపే నాగభూషణం, పిల్లి శివ, కోళ్ల అయ్యప్ప, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మూడో వార్డులో ప్రత్యూష, శ్రీలక్ష్మి ప్రచారం

నిరుపేదల కష్టసుఖాలను చూసే వారే నిజమైన నాయకుడని వారినే మనం ఎన్నుకోవాలని తోట త్రిమూర్తులు కుమార్తె కొట్టు శ్రీలక్ష్మి, కోడలు తోట ప్రత్యూష పేర్కొన్నారు. సోమవారం 3వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జి చావా శిరీష్ చౌదరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు శీలామంతుల సత్యనారాయణ, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, శెట్టి కల్యాణి, నీలం దుర్గమ్మ, మలసాని సీతామహలక్ష్మి, 21 వ వార్డు ఇన్‌చార్జ్ కందినాగ శ్రీదేవి, బేస్ మహాలక్ష్మి, మహిళా నాయకురాలు పాలంగి కమల, పార్టీ నాయకులు అధికారి శ్రీనివాస్, పేపర్తి సత్యానారాయణ, నాగవరపు శ్రీనివాసరావు, కొప్పిరెడ్డి కిట్టయ్య, యాళ్ల శ్రీనివాస్, కొమ్మోజు నాగేశ్వరరావు, రెడ్డి రత్తయ్య నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు జగన్



మాచవరం దళితపేటలో పాదయాత్రగా వెళ్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు, నేతలు

రాయవరం: పేదలు, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మండపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని మాచవరంలో సోమవారం సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్‌కుమార్‌రెడ్డి తదితరులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక దళితపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజల చేసిన సేవలు, అభివృద్ధిని తోట త్రిమూర్తులు వివరించారు. కార్యదక్షుడు, ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి తోట త్రిమూర్తులను అసెంబ్లీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి, సబ్బెళ్ల కాశీఈశ్వరరెడ్డి, ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, తమలంపూడి సత్యనారాయణరెడ్డిలు పిలుపునిచ్చారు. గ్రామమంతా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో ఎంపీటీసీ పలివెల శోభన, సొసైటీ అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, చిక్కాల శ్రీరాములు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ఆరిఫ్, వైఎస్సార్‌సీపీ నేతలు మేడపాటి వెంకటరెడ్డి, మేడపాటి బసివిరెడ్డి, కొవ్వూరి అప్పారెడ్డి, మేడపాటి చంద్రశేఖరరెడ్డి, కోట వెంకట్రావు, వాసంశెట్టి రాధాకృష్ణ, గుంటముక్కల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై నమ్మకం కలిగించింది జగనే

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పట్టాభి, రాధాకృష్ణ



కాలనీలో ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి, నాయకులు, కార్యకర్తలు

మండపేట: సంక్షేమం అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకాన్ని కలిగించారని దీనికి తార్కాణం గత ఐదేళ్లగా రాష్ట్రంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధేనని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం 11వ వార్డులో వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, వార్డు ఇన్‌చార్జి కనికెళ్ల పల్లవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాలనీ పర్యటించి ఇంటింటికీ సంక్షేమ కార్యక్రమాలను, నియోజకవర్గంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కృషిని వివరించారు. ఈ సందర్భంగా పట్టాభి, రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కారణంగా మండపేట నియోజకవర్గంలో పేదలు ఎంతో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతున్నారని, వారి జీవన ప్రమాణాలను ముఖ్యమంత్రి జగన్ ఎంతో మెరుగుపరిచారన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నాయకత్వంలో మండపేటలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 15ఏళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న వేగుళ్ల జోగేశ్వరరావు చేసిన అభివృద్ధి నాలుగేళ్లుగా తోట త్రిమూర్తులు చేసి చూపించారన్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులును అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు సంతస శాంతకుమారి, సన్మాల ధనరాజు, విప్పర్తి సింహాచలం, పాలమాల సత్తిబాబు, గునిపే శ్యామ్, గూన అబ్బులు, కోనాల చంద్రబోస్, సొసైటీ ప్రెసిడెంటు పెంకే గంగాధర్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్‌బాబా, కొడమంచిలి భాస్కరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, సాధనాల శివభగవాన్, జొన్నపల్లి సత్తిబాబు, దాసరి సత్యనారాయణ, పంపన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను విక్రయిస్తున్న ఘరానా మోసగాడు

- ప్రభుత్వ ఉద్యోగినంటూ మోసం చేస్తున్న వైనం
- పట్టుకున్న వెఎస్సార్ సీపీ నాయకులు
- పోలీస్ స్టేషన్ గోడ దూకి పరారీ



కారుతో సహా పట్టుబడిన మోసగాడు అభిరామ్



మోసగించిన వ్యక్తిని ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రసాద్



అభిరామ్, నిందితుడు

మండపేట: టిడ్కో గృహాలను విక్రయించాడానికి ప్రయత్నించిన ఘరానా మోసగాడిని మండపేట పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం పట్టుకున్నారు. 22వ వార్డు ఇన్‌చార్జి అన్యం ప్రసాద్ కథనం ప్రకారం... రాజమండ్రి నగరానికి చెందిన ఆలపాటి అభిరామ్ తాను కలెక్టర్ కార్యాలయంలో ఇంజినీర్‌గా పని చేస్తున్నానని గొల్లపుంతలోని టిడ్కో గృహాలు కొన్ని మిగిలిపోయాయని వాటిని విక్రయించే అధికారం తనకుందని చెబుతూ మండపేట పట్టణానికి చెందిన కొండపల్లి వెంకటేష్, వేలంపాలెపు పావని దంపతులకు టిడ్కో గృహాన్ని బేరం పెట్టాడు, తన కారుకు ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ వేయించి రావడంతో భార్యాభర్తలు ఆయనను నమ్మారు. హుండయ్ కారు ఆస్టా ఏపీ 37 బీజెడ్ 444తో వచ్చిన అభిరామ్ టిడ్కో కాలనీలోని సీ -11 ఫ్లాట్ 2ను కొండపల్లి వెంకటేష్ దంపతులకు విక్రయించాడు. మండపేట మున్సిపల్ కార్యాలయం లోపలకు తీసుకెళ్లి వారి నుంచి రూ.25వేలు తీసుకుని, తర్వాత మరో రూ.5 వేల ఇక్కడ ఎమ్మార్వో కార్యాలయానికి ఇవ్వాల్సి వస్తుందని నమ్మబలికాడు. అనంతరం టిడ్కో కాలనీకెళ్లి ఆ ఫ్లాటుకు తాళం వేసి తాళాలతో వారికి అప్పగించాడు. ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ సోదరుడు తనకు కూడా ఫ్లాటు కావాలని కొనుగోలు చేస్తానని చెప్పడంతో ఆలపాటి అభిరామ్‌ను మండపేట వచ్చారు. ఈ సంగతి తెలుసుకున్న 22వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అన్యం ప్రసాద్ ఇదేదో మోసంలా ఉందని గ్రహించి డబ్బులు కలువపువ్వు సెంటర్‌లో ఇస్తాం రమ్మని చెప్పారు. ఫ్లాటు విక్రయాలు బాగున్నాయని అభిరామ్ కలువపువ్వు సెంటరుకు వచ్చి వారి కోసం ఎదురు చూశాడు. అక్కడ గుమిగూడిన వ్యక్తులను చూసి కారును వెంటనే తిప్పేశారు. కార్యకర్తలు కిలో మీటరు వెళ్లిన తర్వాత కారును వెంబడించి ఎట్టకేలకు పట్టుకున్నారు. కొండపల్లి వెంకటేష్ ఫ్లాటు కొనుగోలుకు ఇచ్చిన డబ్బులు తిరిగి రప్పించి పోలీసు స్టేషన్‌కు కారును, మోసగాడిని అప్పగించారు. అయితే ఈ లోగా స్టేషన్‌లో పోలీసులతో జరిగిన విషయాన్ని చెబుతుండగా అభిరామ్ గోడ దూకి చేతికి దొరక్కుండా పారిపోయారని ప్రసాద్ తెలిపారు.

రూ.ఆరు కోట్ల విలువైన బంగారం, వెండి సీజ్



గోపాలపురం చెక్‌పోస్టు వద్ద అధికారులు సీజ్ చేసిన వ్యాన్

రావులపాలెం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జాతీయ రహదారిపై గోపాలపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సోమవారం అధికారులు సుమారు రూ.6 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులను సీజ్ చేశారు. ఎస్ఎస్‌టీ బృందం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వైపు నుంచి అమలాపురం వైపు బీవీసీ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన వ్యాన్‌లో వెండి, బంగారం వస్తువులను తరలిస్తున్నారు. ఆ వాహనానికి ఎన్నికల కమిషన్ అనుమతులు లేకపోవడంతో అధికారులు సీజ్ చేశారు. వాహనంలో ఉన్న బిల్లుల ఆధారంగా సుమారు 20 కేజీల 313 గ్రాముల వెండి వస్తువులు, 9 కేజీల 312 గ్రాముల బంగారు వస్తువులున్నట్టు గుర్తించారు. అనుమతులు లేని కారణంగా వ్యాన్‌ను సీజ్ చేసినట్టు టీం ఇన్‌చార్జి, రావులపాడు పంచాయతీ సెక్రటరీ ఎం.పట్టాభి సీతారామయ్య తెలిపారు. మొత్తం వస్తువుల విలువ రూ.6,65,07,212గా గుర్తించామన్నారు. వ్యాన్‌ను ఉన్నతాధికారుల అనుమతితో ఓపెన్ చేసేందుకు ఆర్డీఓ కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు. తనిఖీల్లో రావులపాలెం సీఐ ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

బరిలో ఉన్న అసెంబ్లీ అభ్యర్థులు వీరే

- మండపేట నియోజకవర్గంలో 13 మంది, రామచంద్రపురం నియోజకవర్గంలో 13 మంది
- స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు



అభ్యర్థుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సుధాసాగర్

రామచంద్రపురం: నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. గడువు ముగిసేటప్పటికి రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ బరిలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ పూర్తి అయ్యే సరికి మొత్తం 21 మంది 32 సెట్లనామినేషన్ల దాఖలు చేయగా డమ్మీలుగా వేసిన వారిని తిరస్కరించగా 16 మంది మిగిలారు. అయితే ఈ 16 మందిలో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసి ఆకెళ్ల ముఖలింగరావు, గుత్తుల పెదరాజు, బర్ల పార్వతీదేవి తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. దీంతో పోటీలో 13 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఆర్వో ఎస్ సుధాసాగర్ వెల్లడించారు. ఉపసంహరణ పూర్తి కాగానే అభ్యర్థులతో సమావేశం అనంతరం ఆర్వో పోటీలో ఉన్న వారికి ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి కోట శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పిల్లి సూర్యప్రకాశ్, బీఎస్పీ నుంచి మాతా రాణి సుబ్రహ్మణ్యం, టీడీపీ నుంచి వాసంశెట్టి సుభాష్ తదితరులు బరిలో ఉన్నారు. ఈ పార్టీల అభ్యర్థులతో పాటుగా స్వతంత్రులకు గుర్తులను కేటాయించారు. అనంతరం ఆర్వో సుధాసాగర్ పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ ఇన్‌ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ షెడ్యూల్, పోలింగ్ కేంద్రాల వివరాలను ఎనక్షర్ 19, పీనల్ ప్రొవిజన్స్ వివరాలను తెలియపరుస్తూ సంబంధిత పత్రాలను అభ్యర్థులకు ఆర్వో అందజేశారు.

మండపేట అసెంబ్లీ బరిలో 13 మంది

మండపేట : వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండపేట బరిలో మొత్తం 13 మంది అభ్యర్థులు నిలిచారు. మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో ముగ్గురు డమ్మి అభ్యర్థులు నామినేషన్లు తిరస్కరించగా 13 మంది ఎన్నికల బరిలో ఉన్నారని మండపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి డీవీఎస్ ఎల్లారావు తెలిపారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఉపసంహరణలో ఒక్కరు కూడా తమ నామినేషన్‌ను ఉపసంహరించుకోకపోవడంతో 13 మంది బరిలో నిలిచారు. వైఎస్సార్ సీపీ నుంచి తోట త్రిమూర్తులు, టీడీపీ నుంచి వేగుళ్ళ జోగేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా కామన ప్రభాకరరావు ప్రధానంగా పోటీ పడనున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా మందపల్లి రవి, కోన సూర్యభాస్కరరావు, మార్ని సత్యనారాయణ, రాయుడు శ్రీనివాస్, కోన వీరవెంకట సత్యనారాయణ, కోన శ్రీకృష్ణ పోటీలో ఉన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

- టీడీపీ అబద్ధాలు, మోసాలకు కాలం చెల్లింది
- వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం



పసలపూడిలో ప్రచారం చేస్తున్న శ్రీనివాసరావు, పార్టీ నేతలు, కార్యకర్తలు

రాయవరం: పేదల సంక్షేమం సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యవుతుందని ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని రాయవరం, పసలపూడి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు, బడుగు, బలహీన, మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం జగన్ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో సువర్ణపాలన వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు పాలనలో బీసీలకు మేలు జరిగిందా అని వారు ప్రశ్నించారు. అందుకే అసెంబ్లీ అభ్యర్థిగా తోట త్రిమూర్తులు, పార్లమెంట్ అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావులను బలపరుస్తూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచ్‌లు చంద్రమళ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ పులగం శ్రీనివాసరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గంటి రోజా, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, పార్టీ నేతలు పోతంశెట్టి సత్తిబాబు, తాడి రామచంద్రారెడ్డి, కర్రా వెంకటేశ్వరరావు, పడాల కుసుమ హరనాధరెడ్డి, మందపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం అభివృద్ధే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్
- రెండు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



తామరపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సూర్యప్రకాష్

కె.గంగవరం: మునుపెన్నడు లేనివిధంగా రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని తామరపల్లి, కె.గంగవరం గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు కేవలం ఓట్ల కోసం నీచమైన రాజకీయాలకు దిగుతున్నారని విమర్శించారు. ఒక ప్రక్క నిజాయతీగా రాజకీయాల్లో ఒక హిరోగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీ కుటుంబాలకు మంచి జరిగితేనే ఆశీర్వదించండని కోరుతుంటే ప్రతిపక్ష పార్టీలు వారి హాయంలో అమలు చేసిన పథకం లేకపోయినా, అభివృద్ధి లేకపోయినా నోటికి వచ్చినట్లు బూతులు తిడితూ ప్రచారం చేస్తున్నారన్నారు. విజ్ఞులైన ఓటర్లు ఒక్కసారి ఆలోచించి సంక్షేమ పాలనకు ఓట్లు వేయాలని కోరారు. తమకు ఉన్న రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగేలా చూడాలని కోరారు. రాజానగరం పరిశీలకులు వట్టికూటి రాజశేఖర్, ఎంపీపీ పంపన నాగమణి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ పండు గోవిందరాజు, యువజన నాయకులు జుత్తక శ్యాంప్రసాద్, సచివాలయాల కన్వీనర్ తోకల శ్రీను, పార్టీ నాయకులు యంటపల్లి నాని, రాజు, వల్లూ శ్రీను, మేడిశెట్టి దుర్గారావు, కాపు నాయకులు అడపా నారాయణస్వామి పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మేలు చేసే జగనన్ననే ఎన్నుకుందాం

- మేనిఫెస్టోతో అన్ని వర్గాలకూ మేలు
- చైర్‌పర్సన్ శ్రీదేవి



పట్టణంలో ప్రచారం చేస్తున్న శ్రీదేవి తదితరులు

రామచంద్రపురం: ప్రజలందరికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే తిరిగి ఎన్నుకుందామని మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి పిలుపు నిచ్చారు. పట్టణంలోని పలువార్డుల్లో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత 58 నెలలుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరిస్తూ తిరిగి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిల్లి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని ప్రజలను కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ ఐదేళ్ల కాలంలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రభుత్వ పథకాలు కొనసాగలంటే జగనన్ననే ముఖ్యమంత్రిగా ఉండాలని, అందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్యప్రకాశ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నాయకుల ప్రచారం

మరో పక్కన పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నేతలు, మున్సిపల్ వైస్ చైర్మన్లు చింతపల్లి నాగేశ్వరరావు, కోలమూరిశివాజీ తదితరుల నేతృత్వంలో ప్రచారాన్ని నిర్వహించారు. పలు వార్డుల్లో ఇంటింటికీ వెళుతూ మేనిఫెస్టోలో జగనన్న పేర్కొన్న సంక్షేమ పతకాలను వివరిస్తూ పార్టీకి మద్దతు పలకాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పిల్లి సూర్యప్రకాశ్‌ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్‌లు పెంటపాటి దేవి, వెంకట శ్యామల, సీతారామలక్ష్మి, సాయిలక్ష్మి, పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.